# “ఈ ఆహారము భుజించుడి”

# (6:16-69)

ఒక ఆదివారం సంఘంనుండి యింటికి తిరిగివచ్చిన చిన్నబాలుడు, బైబిలు క్లాసులో తాను నేర్చుకున్న పాఠాన్ని గూర్చి తన తల్లికి చెప్పనారంభించాడు. అతడు యిలా ఆరంభించాడు: “మోషే అనే ఒక మనిషి ఉన్నాడు. అతడు ఈ ప్రజలను ఐగుప్తునుండి నడిపిస్తున్నాడు. వారు సముద్రానికిని, శత్రు సైన్యానికిని మధ్య చిక్కుకొని పోయినప్పుడు,” అని అంటే, తన బిడ్డను ప్రోత్సహించడానికి, “అతడింకా ఏమి చేశాడు?” అని వాని తల్లి అడిగింది. “అతడు ఇంజినీర్లను పిలిచి ఒక తాత్కాలికమైన వంతెనను నిర్మింపజేశాడు. దానితో ప్రజలు తప్పించుకున్నారు. అప్పుడు ప్రజలు అవతలకు క్షేమంగా దాటిపోయారు. తరువాత ఐగుప్తీయుల సైన్యం ఆ వంతెనపై దాటనారంభించారు. అప్పుడు మోషే ఎయిర్ స్ట్రయిక్స్‌ను పిలిచి ఆ వంతెనను ధ్వంసం చేయించాడు!” అని చెప్పాడట. తల్లి బైబిలు పండితురాలు కాకపోయినా, తనకు మాత్రం కథ అలా జ్ఞాపకం లేదు. “నిజంగా అలాగే జరిగినట్టు మీ టీచర్ నీకు చెప్పిందా?” అని తల్లి వానిని అడిగింది. “లేదు టీచర్ ఏమి చెప్పిందో నేను నీకు చెప్పినట్టయితే, నీవు దానిని ఎన్నడూ నమ్మలేవు!” అని ఆ బాలుడు తన తల్లికి ప్రత్యుత్తరమిచ్చాడు.[1]

అయిదువేల మందికి ఆహారం పెట్టడం అనేది ఆలాటి కథనమే. ఆకలిగొని ఉన్న అయిదువేల మంది సైనికులకు అయిదు యవల రొట్టెలు రెండు చిన్న చేపలతో యేసు ఆహారం పెట్టాడు. ఆ మనుష్యులందరు తిని తృప్తి పొందిన తరువాత మిగిలిన ముక్కలు పండ్రెండు గంపలకు ఎత్తారు. అలాటప్పుడు, “రాజుగా చేయుటకు వారు వచ్చి తన్ను బలవంతముగా పట్టుకొనబోవుచున్నారనేది” ఆశ్చర్యపడవలసిన విషయం కాదు (6:15). వారు చూచిన (రుచి చూచిన) శక్తి వారు గ్రహించగల దానికంటెను మించినదై ఉంది.

తమకు రాజుగా చేసికొనడానికి ఆ జన సమూహము బలవంతపెట్టనైయున్న సంగతిని ఎరిగిన యేసు, “మరల కొండకు ఒంటరిగా వెళ్లెను” (6:15). ఆయన తన పన్నెండు మందిని ముందు నావలో పంపినట్టును, తరువాత ఆయన జన సమూహములను పంపివేసినట్టును మత్తయి, మార్కు అనేవారు దాఖలు చేశారు (మత్తయి 14:22; మార్కు 6:45). “మరల యేసు కొండకు ఒంటరిగా వెళ్లెనని” మాత్రమే యోహాను వ్రాశాడు (6:15). అప్పుడు, సాయంకాలమున, నావలో శిష్యులు తిరిగి కపెర్నహోము ముఖం పట్టారు. కథలో ఈ సమయమందు, యేసు తప్ప మిగిలిన వారందరు, గాఢంగా కలత చెంది ఉంటారు. ఆశ్చర్యకరమైన విజయానికి ఆయన తన వీపు చూపాడు అనేది వారి దృష్టి: “ఆయన ఏమి ఆలోచిస్తూ ఉంటాడు?” అని వారు తప్పక ఆశ్చర్యపోతూ ఉండవచ్చు.

ఆ రాత్రి ఆ పన్నిద్దరు యింకను కలత చెందియుంటారు. వారు రాత్రివేళ ఆ సరస్సును దాటి వెళ్లుతూ ఉండగా, భయంకరమైన పెనుగాలి తుఫాను చెలరేగి వారిని ముంచివేసేలా భయపెట్టింది (6:16-18). ఆ సమయంలో యేసు నీళ్లపై నడిచినట్టు వారు చూచారు. ఆయన వారి భయాందోళనను గమనించి, "నేనే, భయపడకుడి" అని వారితో చెప్పాడు (6:20). ఆయన వారి నావలో కాలుపెట్టగానే వారు కపెర్నహోమునకు చేరారు. ఉల్లాసము, ఆశ్చర్యము, పట్టలేనంత సంతోషము, అంతకుమించిన నిరాశ, దిగ్భ్రమ, భయము, ఆందోళన, అత్యధికమైన విముక్తి: దీనినంతటిని శిష్యులు ఒక్క దినముననే అనుభవించారు!

తన్ను వెంబడించి, రొట్టెలు చేపలు తిన్న జన సమూహం మరునాడు తిరిగి ఆయనను వెదకనారంభించారు. ఆయన కపెర్నహోమువాడని ఎరిగి (ఆయన పరిచర్యకు కేంద్రమై యున్న), ఆయనను కనుగొనడానికి పడవలలో బయలుదేరారు. ఆ దినాన ఎంతమంది జనులు పయనించారో యోహాను దాఖలు చేయలేదు. కాని వారిలో ఎక్కువ మంది ప్రజలు యేసును రాజుగా చేయాలని ఇంకా ఆశపడుతూనే ఉన్నారు. వారు కపెర్న హోమునకు రాగా, ఆయనను సమాజ మందిరంలో వారు కనుగొన్నారు (6:59). వారు ఏమి వినబోతున్నారో వారికి అంతగా తెలియదు. ప్రభువు చేసిన ప్రసంగాలలో కటువైనది, ఆవశ్యకమైనది ఆయన ఎన్నడూ చేయలేదు; అతడు ప్రాణాహారమై ఉన్నట్టు వారు వినబోతున్నారు.

## ఉపదేశము (6:25-59)

### చౌకబారు శిష్యత్వము (6:25-34)

యోహాను సువార్తలో యిప్పటివరకు మనం చదివినదానిలో, మరునాడు ఆ జనులు కూడిరాగా యేసు వారిని దయగల మాటలతోను, అభినందనతోను అంగీకారంతోను స్వాగతం పలుకలేదంటే నీవు ఆశ్చర్యపడకపోవచ్చు. నీకొదేముకు ఆయన ఎంత ఆకస్మికమైన ప్రత్యుత్తరం యిచ్చాడో (3:3), దాన్ని గుర్తు చేసేలా యేసు ఈ జన సమూహాన్ని గద్దించాడు:

> -మీరు సూచనలను చూచుటవలన కాదు, గాని రొట్టెలు భుజించి తృప్తి పొందుటవలననే నన్ను వెదకుచున్నారని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. క్షయమైన ఆహారము కొరకు కష్టపడకుడి గాని నిత్యజీవము కలుగజేయు అక్షయమైన ఆహారముకొరకే కష్టపడుడి; మనుష్య కుమారుడు దానిని మీకిచ్చును, ఇందుకై తండ్రియైన దేవుడు ఆయనకు ముద్రవేసియున్నాడని చెప్పెను (6:26, 27).

ప్రజలు దేవుని వద్దనుండి సూచక క్రియ చూచిన విషయాన్ని యేసు గట్టిగా తెలిపాడు. యేసు జీవితంలో దేవుని హస్తము ఉన్నట్టు వారు గుర్తించారు. కాని యేసుతో వారు ఎట్టి సహవాసము కావాలని దేవుడు కోరుతున్నాడో దానిని ఎరగడంలో వారు విఫలులౌ

తున్నారు. తండ్రిని తమకు చూపేలా వారు ఆయనను ఆశ్రయించడానికి బదులు అద్భుతమైన ఆహారము యొక్క భావం ఏమైయుందో ఆ తీర్మానాలకు తామే వచ్చారు. (వాక్యమనే భావంలో) వారు నమ్మారు (యోహాను సువార్తలో వాక్యాన్ని యేసు నిర్వచించిన భావంలో) వారు నిజంగా నమ్మలేదని మనం చెప్పవచ్చు.

తమ భౌతికమైన అవసరతలు తీర్చబడడానికి ఆయన సాధనమైనట్టు జన సమూహాలు చూస్తున్నట్టు యేసు గుర్తించాడు. "వారు రొట్టెలు భుజించి తృప్తిపొందారు" (6:26). కేవలం ఈ జీవితానికి సంబంధించిన దీవెనలను పొందడానికే ఒకడు ఎప్పుడైనా యేసును అనుసరిస్తే, యిదే లోపం కన్పిస్తుంది. ఉదాహరణకు, యేసు తన వ్యాపారాన్ని, కుటుంబాన్ని, లేక ఆరోగ్యాన్ని కాపాడి వాటిని మెరుగుపరచతాడని ఒకడు ఆయనను అనుసరించవచ్చు. అదంతా నిజమే కావచ్చు కూడా, అయినా ప్రజల పక్షంగా క్రీస్తు యొక్క అక్కర ఏమంటే, తన ద్వారా వారు తండ్రిని తెలిసికోవాలి. ఇతరమేదైనా నకిలీ మతమే! యేసును అనుసరించడంలో ఆయన మనకు ఏమి ఇస్తాడనే "సులభ శిష్యత్వ" భావనను యేసు నిరాకరించాడు.

"మేము దేవుని క్రియలు జరిగించుటకు ఏమి చేయవలెను?" అని జన సమూహం యేసునడుగ నారంభించింది (6:28). "యేసు – ఆయన పంపిన వానియందు మీరు విశ్వాస ముంచుటయే దేవుని క్రియ" అని వారికి ఉత్తరమిచ్చాడు (6:29). విశ్వసించడమే యోహాను సువార్త యొక్క ఉద్దేశమని మరోసారి మనం గుర్తు చేయబడుతున్నాం (20:31), అంటే, కేవలం ఏదో ఒకటి సత్యమని అంగీకరించడం కంటె అధికమైనది. అప్పుడు జనులు మన్నా అనే అంశాన్ని ఎత్తారు. మోషే కాలంలో అది "పరలోకంనుండి వచ్చిన ఆహారం." మోషే కాలంలోని మన్నాకంటె దేవుడు యిప్పుడు "నిజమైన ఆహారమును," శ్రేష్ఠమైన దానిని యిస్తున్నట్టు ఆయన తెలిపాడు. ఈ కథలో ఈ సమయానికి, యేసుతో సమరయ స్త్రీ యొక్క సంభాషణలోని పాయింటు వంటి దానివలె ప్రజలు స్పందించారు (4:15). ఆయన చెప్పిన ఆహారాన్ని తమకిమ్మని వారు యేసును అడిగారు. వారు అడిగిన దానిని యేసు అవకాశంగా తీసికొని తనను వెంబడించడంలోని లోతైన భావాన్ని బోధించాడు.

## గట్టి శిష్యత్వం (6:35–52)

"జీవాహారము నేనే" (6:35) అనే మాటలు యేసును సందర్శించిన జన సమూహము మధ్య బాంబు ప్రేలుడులా ఉంది. "నేనే" అనే ప్రయోగం, మండుచుండిన పొదలో మోషేకు దేవుడు వినిపించిన **"ఉన్నవాడను"** అనే మాటలవలె ధ్వనించాయి (నిర్గమ. 3:14బి). ఇది ఆకస్మిక సంభవం కానేకాదు. తన దైవత్వంతో యోహాను సువార్తలో యేసు జనులను ఎదుర్కొంటూనే ఉన్నాడు. వారి గాఢమైన అవసరతలను తృప్తిపరచ గలవాడు తానే అయ్యున్నట్టు యేసు చెప్పుకొంటున్నాడు. బహు తరచుగా, రెండవ రకపు అవసరతలను సంతృప్తిపరచుకొనడానికి మనం దేవునివైపు చూస్తాం. మనకు నిజంగా అవసరమైనదేమంటే – దేవుడు మన ఆత్మల యొక్క కష్టతరమైన అవసరతలను తీర్చడం. వారికి మిక్కిలి ఎక్కువగా అవసరమయ్యింది వారి కడుపులు నింపడం కాదని, వారి ఆత్మలను నింపడమేనని యేసు గుర్తించాడు. వారి ఆత్మలను నింపే ఆహారంగా

ఆయన తనను తాను అప్పగించుకున్నాడు. రాజకీయ స్వాతంత్ర్యం అనే అల్పమైన భోజనంతో జనులు తమ అవసరతలను నింపుకొన జూస్తున్నారు. వారికి అత్యవసరంగా కావలసింది దేవుడు అనే విషయం ఆయన ఎరుగు!

దానికి ప్రత్యుత్తరంగా ప్రజలు సణిగారు. దేవుడు తగినంత భద్రత తమ యెడల తీసికొనలేదన్నట్టు నిరంతరము సణిగినప్పటి నిర్గమకాండంలోని ఇశ్రాయేలీయుల కథ మరలా జ్ఞప్తి చేయబడింది. ఇప్పుడు మాత్రం యేసు తన్ను గూర్చి గొప్పగా చెప్పు కొంటున్నాడనే ఉద్దేశంతో సణిగారు. కొందరు యేసు యొక్క భౌతికమైన కుటుంబాన్ని చూచి, ఆయన సాధారణమైన ఆరంభం గలవాడైయున్నట్టు మాట్లాడారు. ఆయనను "ప్రవక్త"యని గుర్తించినట్టు కన్పిస్తుంది (6:14). ఆయనను తమకు రాజుగా చేసికోవాలని ఆతురతతో ఉన్నారు గాని ఆయన దేవుని కుమారుడని, పరలోకంనుండి దిగివచ్చినవాడని సంపూర్ణతతో వారాయనను అంగీకరింపకయున్నారు! తన ఉపదేశముతో తికమకపెడుతూ కలవరము చెందిన జన సమూహానికి యేసు ఏమి చేశాడని నీవు అనుకుంటావు? వాగ్వాదాన్ని తగ్గించి శ్రోతలను ఆదరించాలనే భావన నాకు కలుగుతున్నా, తీవ్రమైన, తీక్షణమైన బోధలను యేసు ఒత్తిపెట్టి ముందుకు సాగే తీర్మానంలో (బైబిల్లో ఎక్కడే కన్పించనంతగా) ఉన్నాడు!

**సంపూర్ణ శిష్యత్వం (6:53-56)**

"కావున యేసు ఇట్లనెను – మీరు మనుష్యకుమారుని శరీరము తిని ఆయన రక్తము త్రాగితేనే కాని, మీలో మీరు జీవము గలవారు కారు" (6:53). క్రైస్తవ విశ్వాసము యొక్క ఆరంభ సంవత్సరాలలో, క్రైస్తవులు నరమాంస భక్షకులనే నేరం తేబడేది, అందులో ప్రత్యేకించి ఆయన శరీరమును తిని రక్తమును త్రాగి అనే క్రీస్తు మాటలను వారు వల్లించినప్పుడు! ఆలాటి తీవ్రమైన ప్రతిపాదనలో ఆయన అర్థమేమి?

ఆ జన సమూహములోని అనేకులకు ఆయన పలుకులు పిచ్చివాని వెర్రి మాటలుగా వినిపించి యుండవచ్చు. అయితే మనుష్య కుమారునితో సరియైన బాంధవ్యము వాడుకకు సంబంధించినది. కేవలం పరిచయస్తులు, స్నేహితులు, సైనికులు లేక పౌరులు అనేదాని కంటె ఎక్కువైన బాంధవ్యాన్ని ఆయన కోరాడు. నిజంగా వెంటాడేవాడు ఆయనయందును ఆయన వానియందును నిలిచియుండాలని ఆయన వక్కాణించాడు (6:56). రాజు తన ప్రజలతో, సైన్యాధిపతి తన సైన్యంతో, లేక ఒక రబ్బీ తన విద్యార్థులతో ఉండే దానికంటె ఎక్కువైన సన్నిహితత్వం తాను కలిగియుండాలని కోరాడు. ఆహారము జీర్ణమై వారి శరీరంలోని ప్రతి అణువు పీల్చుకునే ఆహారంలా ఉండాలని ఆయన నిర్బంధించాడు. మరోవిధంగా చెప్పాలంటే, "మీరు నన్ను మీ గుండెలోని గుండెగా చేసికోవాలని" యేసు వారికి తెలియజేశాడు.

యేసు యొక్క సందేశం నేడు ఎలాగో అలాగే రెండు వేల సంవత్సరాల క్రితం అంత భయానకమయ్యిందిగాను దిగ్భ్రమ కలిగించేదిగాను ఉంది. తన అనుచరులుగా ఉండగోరేవారితో మామూలు సహవాస బాంధవ్యాన్ని ఆయన యిప్పటికిని నిరాకరిస్తాడు. మన నాళాలలో రక్తం, మన ఊపిరితిత్తులలోగాని, మన ఎముకలలో మూలుగ ఉన్నంత

సమీపంగా ఆయన మనతో యింకా ఉండాలని కోరుతున్నాడు. మన జీవితం యొక్క రహస్య స్థానాలలోనికి ఆయనను అంగీకరించవలసిందిగా లేక అనుమతించవలసిందిగా ఆయన డిమాండ్ చేస్తున్నాడు – అది మన బ్యాంక్ ఎకౌంట్లలోనికేగాని, మన వివాహాల లోనికేగాని, లేదా మన అభ్యుదయేచ్ఛలలోనికే గాని ఆయనకు ప్రవేశమియ్యాలని ఆయన కోరుతున్నాడు. జీవాహారముగా, మనతో నూటికి నూరు శాతం సన్నిహిత సంబంధం కంటె ఆయన ఏ తక్కువ కోరడం లేదు.

## ప్రత్యుత్తరం (6:60-69)

### గుంపు (6:60–66)

యేసు యొక్క సందేశం విన్న తరువాత, ఆ గుంపు సణుగుడును కొనసాగించింది. ఈ ఉపదేశాలు "కఠినమైనవని" వారు అంగీకరించారు (6:60). ఉపదేశాలు కష్టమైనవి గనుక వారి హృదయాలు కఠినమైనవి. అప్పుడు, బైబిల్లో అతి విషాదమైన సంగతిని యోహాను యిలా దాఖలు చేశాడు: "అప్పటినుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుక తీసి, మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు" (6:66). గలిలయలోని యేసు యొక్క బహిరంగ పరిచర్యకు యిది మలుపు తిరుగుడుగా మారింది. ఆయన ఆహారం పెట్టిననాడు జనుల మధ్య ఆయన పొందిన ఖ్యాతి, మంచితనం ఆయన గలిలయలో మరెన్నడు అనుభవించలేదు. జన సమూహాలుగా వచ్చారు, వారు పరలోకంనుండి అనుగ్రహింపబడిన ఆహారాన్ని భుజించారు, వారు ఉత్సాహ భరితులయ్యారు, కష్టతరమైన యేసు బోధలు విన్నారు. చివరిలో, వారు వెళ్లిపోయారు. యేసును వారు తమ రాజుగా అంగీకరింప నిష్టపడ్డారు, ఆయనను వారి ప్రభువుగా సేవించడానికి అయిష్టతను కనుపరచారు.

### పన్నెండు మంది (6:67–69)

నిరాశ చెంది కోపముతో యేసు వద్దనుండి జనులు ప్రవాహంగా వెళ్లిపోతుండగా, ఆయన, తన పన్నెండు మందివైపు తిరిగి, మీరు కూడా వెళ్లిపోతారా అని వారినడిగాడు. తాను పలుమార్లు చేసినట్టు పేతురు తాను ఊహించిన దానికంటె బహు తెలివిగా యిలా ప్రత్యుత్తర మిచ్చాడు: "ప్రభువా, యెవని వద్దకు వెళ్లుదుము? నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు ..." (6:68). పేతురును తక్కిన పదకొండుమందియు, జనసమూహాలు ఎంతగా కలత చెంది నిరాశపడ్డాయో, అంతే నిరాశపడియుండవచ్చు, కాని యేసు వారి అతి శ్రేష్ఠమైన నిరీక్షణగా మిగిలిపోయినట్టు వారు తలంచారు. ఆయన వారిని నిరాశపరచాడని వారు తలంచినప్పటికిని, వారు ఆయనను యింకను విశ్వసించారు. ఇతరులు వెడలిపోగా వారు నిలిచియుండడంలో, ఆ పన్నిద్దరు బైబిలు విశ్వాసానికి యింకొక అడుగు ముందుకు వేశారు.

ఈ లేఖన భాగమందు పేతురు చెప్పింది, దేవునియందలి విశ్వాసానికి మనుష్యులను తెచ్చుటలో కీలక భాగమైనట్టు ఫ్రాన్సిస్ షాఫర్[2] నమ్ముతాడు. దేవునియందు విశ్వాసులు

కానివారితో షాఫర్ మాట్లాడేటప్పుడు, విశ్వాసానికి వేరు మార్గాలు ఏవి ఉన్నాయో చూడమని వారిని బలవంతపెట్టతాడు. సంపూర్ణమైన తప్పు ఒప్పులు లేని, నిరీక్షణలేని, మానవ డిగ్నిటీలేని లోకంలో ఉండ సిద్ధపడతావా అని అతడు ఒప్పింపబడ్డాడు. "ప్రభువా, యెవని యొద్దకు వెళ్లుదుము? నీవే నిత్యజీవపు మాటలుగలవాడవు ..." అనే పేతురు యొక్క గ్రహింపుకు మనుష్యులను తెచ్చేలా వారిని అతడు నిరాశ అంచులకు కొనిపోతాడు.

## ముగింపు

ఈ పాఠం ముగించడానికి ముందు మరో ప్రత్యుత్తరాన్ని మనం గమనించవలసి ఉంటుంది: జన సమూహానికి ప్రభువు యిచ్చిన ప్రత్యుత్తరం. నిత్యుడగు దేవుని వాక్యము "మన మధ్య నివసించడానికి" ఎంత త్యాగం చేసి రావడం జరిగిందో మొదటి అధ్యాయం నుండి యోహాను సువార్త ఉదహరిస్తుంది. ఆయన మానవ జాతిని వెదకుతూ వచ్చాడు. తన ఉపదేశంనుండి జన సమూహాలు తరలి వెళ్లినప్పుడు ఆయన ఎలా ప్రత్యుత్తర మిచ్చాడు? జనులు రక్షింపబడాలని యేసుకంటె ఎక్కువగా కోరేవాడు ఎవడును ఉండడు, అయితే వారు వెళ్లడం ఆయన అక్కడ నిలిచి చూడనిష్టపడ్డాడు. ఆయన హృదయం పగిలి పోతుంటుందని నిశ్చయంగా నాకు తెలుసు. అయితే ఆయన వారివెంట పరుగెత్తడం గాని తిరిగి రమ్మని వారిని బతిమాలడంగాని, వారు నిలిచియుంటేనే చాలునని ఆయన తన సందేశాన్ని నెమ్మదిగా యివ్వడానికి గాని సిద్ధపడ్డాడా? ఆయన జీవాహారమై ఉన్నాడు. "మనుష్య కుమారుని శరీరము తిని ఆయన రక్తము త్రాగడం" కంటె ఏ తక్కువైన దానిని ఆయన అంగీకరింపడు (6:53). ఇది కఠినమైన సందేశమే, కాని అది మాత్రమే జీవాన్ని ప్రసాదించు సందేశమై ఉంది.

ఏ కఠినమైన తీర్మానం చేసికోమని తనను వెంబడించే ఆరంభ అనుచరులకు యేసు పిలుపునిచ్చాడో, దానినే అనుసరించవలసిందిగా ఆయన నేడు మనలను పిలుస్తున్నాడు. ఆయన లేకుంటే మనం పూర్ణంగా నశించినవారమై ఉంటాం గనుక మనం ఆ కఠినమైన సందేశాన్ని అంగీకరింపవలసినవారమై ఉంటాం. మరియు మన విశ్వాసపు యాత్ర ఆయన ఆజ్ఞలకు లోబడేలా మనలను నడిపించవలసి ఉంటుంది. ఈ యాత్ర విశ్వాసము (మన జీవితంలో యేసునందు విశ్వాసముంచడం), మారుమనస్సు (మన పాప మార్గములనుండి మళ్లుకొనడం), బాప్తిస్మం ("నీటి మూలముగాను ఆత్మ మూలముగాను [మరల] జన్మించడం"; యోహాను 3:5) అనే వాటితో ఆరంభమౌతుంది. అప్పుడు, యోహాను సువార్త యొక్క మాటలనే వినియోగిస్తే, ఆయన మనయందు, మనము ఆయనయందు నిలచి కొనసాగవలసి ఉంటుంది (యోహాను 6:56; 15:4-7).

---

సూచనలు

[1]Told in Leon Morris, *Expository Reflections on the Gospel of John* (Grand Rapids, Mich.: Baker Book House, 1988), 175. [2]Francis A. Schaeffer, *The God Who Is There* (Downers Grove, Ill.: InterVarsity Press, 1968), 126-31.